# S.R. RAPID TEST - 2

**CLASS - 10** | **TEST - 2**

## తెలుగు

**Time : 3.15 Hrs.** PAPER - I & II **Max. Marks : 100**

**సూచనలు :**
1. ఈ ప్రశ్నపత్రంలో మూడు సెక్షన్‌లు ఉంటాయి.
2. ప్రశ్నపత్రము చదువుకోవడానికి 15ని.లు, జవాబులు రాయడానికి 3.00గం॥ల సమయం ఉంటుంది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రముగా రాయాలి.

---

## విభాగము - I

### I. అవగాహన - ప్రతిస్పందన : (32 మా)

**1. ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **1 X 8 = 8 మా**

సురుచిరతారకాకుసుమశోభి నభోంగణభూమిఁ గాలమ
న్గరువపుసూత్రధారి జతనంబున దిక్పతికోటి ముందటన్
సరసముగా నటింపఁగ నిశాసతి కెత్తిన క్రొత్తతోఁపుఁబెం
దెర యన నొప్పె సాంధ్యనవదీధితి పశ్చిమదిక్తటంబునన్

**(లేదా)**

అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృప పేర్మి నెందఱతిథుల్ చనుదెంచినఁ గామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**2. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగం లేకుండా పూరించి, భావం రాయండి.** **1 X 8 = 8 మా**

అనలజ్యోతుల నీ పతివ్రతలఁ ........................................
..........................................................................
..........................................................................
.......................................... దుశ్చారిత్రముల్ సాగునే?

**(లేదా)**

నీరము తప్తలోహమున ..........................................
..........................................................................
..........................................................................
....................................................గొల్చు వారికిన్

**3. రామాయణంలోని ఒక కాండ నుండి ఇవ్వబడిన కింది వానిని సంఘటననుసరించి సరియైన క్రమంలో రాయండి.** **8 మా**

అ. హనుమంతుడు ఒక్కసారిగా ఆకాశంలోకి ఎగిరి లంకకంతా నిప్పుపెట్టాడు.

ఆ. తోకకు నిప్పుపెట్టి ఊరంతా ఊరేగిస్తున్నారు.

ఇ. బట్టలతో హనుమంతుని తోకను చుట్టారు. నూనెతో తడిపారు.

ఈ. హనుమంతుని తోకకు నిప్పంటించి లంకంతా కలయ దిప్పమన్నాడు రావణుడు.

**4. క్రింది ప్రకటనను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **8 మా**

**పూర్వవిద్యార్థి సమ్మేళనం**

**శ్రీ రాజా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లక్కవరం ప॥గో॥ జిల్లా**

**గౌరవనీయులైన పూర్వ విద్యార్థులారా !**

మన పాఠశాల ప్రారంభించి ది : 13-7-2020 నాటికి 50 సం॥లు పూర్తవ్వబోతున్నాయి. ఆ సందర్భంగా పాఠశాలలో స్వర్ణోత్సవ వేడుకలు చేయ సంకల్పించాము. ఆ వేడుకలు ఫలవంతం కావడానికి పూర్వ విద్యార్థులను ఆహ్వానించేందుకు ది : 12-7-2020 న "పూర్వ విద్యార్థి సమ్మేళనం" పాఠశాలలో ఏర్పాటు చేశాము. పూర్వ విద్యార్థులైన మీ చిరునామాల కోసం ఈ పత్రికా ప్రకటన ఇవ్వడమైనది. పూర్వ విద్యార్థి సమ్మేళనం లోపుగా మీ చిరునామా, చరవాణి సంఖ్య కింది వారికి తెలియజేయగలరు.

ఇట్లు,
ఎస్. రమణ
స్వర్ణోత్సవవేడుక కమిటీ అధ్యక్షులు,
ఇంటి నెం : 25-12-18,
లక్కవరం.

తేది : 1-7-2020 ప॥గో॥ జిల్లా.

ప్రశ్నలు :

అ) 50 సం॥ పూర్తయిన సందర్భంగా ఏ వేడుకలు నిర్వహిస్తారు ?

ఆ) పత్రికా ప్రకటన ఎందుకొరకు ఇవ్వబడింది ?

ఇ) వేడుకలు ఫలవంతం కావడానికి ఏం చేద్దామనుకున్నారు ?

ఈ) 25 సం॥ పూర్తయినందుకు ఏ వేడుకలు నిర్వహిస్తారు ?

## II. వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మా)

**క్రింది ప్రశ్నలకు ఎనిమిది లేక పది వాక్యాల్లో సమాధానాలు రాయండి.** **3 X 4 = 12 మా**

5. రాత్రి అనే ఆలోచన రానీక చీకటి అనే పేరు విననీక 'వెన్నెల'ను వర్ణించిన కవిని గురించి తెల్పండి.

6. 'పీఠిక' సాహిత్య ప్రక్రియను వివరింపుము.

7. మంథర పాత్ర స్వభావాన్ని రాయండి.

**క్రింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి.** **3 X 8 = 24 మా**

8. "పల్లెటూరి జీవితం ప్రశాంతంగా ఉంటుంది." మీ అభిప్రాయం తెల్పండి.

**(లేదా)**

పావురాల నుండి మానవులు నేర్చుకోవలసిన విషయాలు ఏవి ?

9. వాల్మీకి రామాయణం రచించడానికి దారితీసిన పరిస్థితులను విశ్లేషించండి.

**(లేదా)**

'సీతను అపహరించి రావణాసురుడు తన చావును తానే కొని తెచ్చుకున్నాడు' దీనిని సమర్థిస్తూ రాయండి.

10. సామాన్యులు కూడా అద్భుతాలు సాధించగలరు అనే అంశం దృష్టిలో పెట్టుకొని సామాన్య విద్యార్థులను ప్రోత్సహిస్తూ కరపత్రం తయారుచేయండి.

**(లేదా)**

మీ పాఠశాలను గురించి వర్ణిస్తూ మీ మిత్రునికి లేఖ రాయండి.

## విభాగము - III

## III. భాషాంశాలు : (32 మా)

11. మానవా! నీ ప్రయత్నం మానవా? **- ఈ వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి.**

**1 X 2 = 2 మా**

12. **ఈ క్రింది పద్యపాదానికి గురులఘువులు గుర్తించి, గణవిభజన చేసి ఏ పద్యపాదమో రాయండి.**

తనచూపంబుధిమీద జాచి శ్రవణ ద్వంద్వంబు రిక్కించి వం **1 X 2 = 2 మా**

**ఈ క్రింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.**

13. అ) మేఘం <u>దివి</u>నుండి భువికి రాల్చిన చినుకుపూలే ఈ వర్షం.

**- గీతగీసిన పదానికి అర్థం రాయండి.** **1 మా**

ఆ) <u>కళవళపడటం</u> ఎందుకు ? నెమ్మదిగా జవాబుచెప్పు

**- గీతగీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించి విడిగా రాయండి.** **1 మా**

అ) ఆవేశపడటం ఆ) కోపగించుకోవడం ఇ) కంగారుపడటం ఈ) నిలబడటం

14. అ) హనుమంతుడెగిరితే ధూళి <u>నభమున</u>కు ఎగిసింది. **1 మా**

**- గీతగీసిన పదానికి పర్యాయపదాలు రాయండి.**

ఆ) <u>సముద్రం</u>లోని నీరు ఉప్పగా ఉంటుంది. **1 మా**

**- గీతగీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించి విడిగా రాయండి.**

అ) సాగరం, పయోనిధి ఆ) కడలి, నది

ఇ) సంద్రం, తటాకం ఈ) ఏరు, అంబుధి

15. అ) '<u>పున్నెం</u> కొద్ది పురుషుడు' అని లోకోక్తి. **- గీతగీసిన పదానికి ప్రకృతి పదాన్ని రాయండి.** **1 మా**

ఆ) అన్నిపనులలో <u>ఆసత్తి</u> అవసరం **- గీతగీసిన పదానికి ప్రకృతి పదాన్ని గుర్తించి రాయండి.** **1 మా**

అ) ఆశ ఆ) ఆశక్తి ఇ) సత్తి ఈ) ఆసక్తి

16. అ) విద్యార్థి జీవితంలో ప్రతి <u>నిమిషము</u> విలువైనదే.

**– గీతగీసిన పదానికి వికృతిపదం రాయండి.** **1 మా**

ఆ) దక్షిణ <u>దిశ</u> యముని స్థానం అంటారు.

**– గీతగీసిన పదానికి వికృతిపదం గుర్తించి విడిగా రాయండి** **1 మా**

అ) దశ ఆ) దెస ఇ) దేశ ఈ) దాస

17. విజయం వినయాన్ని పెంచాలికానీ <u>మదోన్మాదం</u> పెరగకూడదు. **– గీతగీసిన పదాన్ని విడదీసి రాయండి.** **1 మా**

18. నిలువు + నిలువు **– సంధిపదాలను కలిపి రాయండి.** **1 మా**

19. గతంలో చిన్నపిల్లలకు <u>వంటాముదం</u> పట్టించేవారు.

**– గీతగీసిన పదంలోని సంధిని గుర్తించి విడిగా రాయండి.** **1 మా**

అ) అత్వసంధి ఆ) సవర్ణదీర్ఘసంధి ఇ) గుణసంధి ఈ) టుగాగమసంధి

20. <u>సమాజరుగ్మతలు</u> దేశానికి కీడు **– గీత గీసిన పదానికి విగ్రహవాక్యం** **1 మా**

21. <u>ప్రతిదినము</u> పెందలకడనే నిద్రలేవడం మంచి అలవాటు.

**– గీత గీసిన పదం ఏ సమాసమో రాయండి.** **1 మా**

22. **కింది వాక్యాలలో రూపక సమాసమునకు చెందిన పదాన్ని గుర్తించి రాయండి.** **1 మా**

అ) పరహితము ఆ) భూజనులు ఇ) సేవావృత్తి ఈ) పూలరాసి

23. "తుఫాను బాధితులకు ప్రజలు చేయూతనిచ్చి ఆదుకున్నారు."

**– ఈ వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయండి.** **2 మా**

24. "మంత్రాలకు చింతకాయలు రాలటం" **– ఈ జాతీయాన్ని ఉపయోగించి సొంతవాక్యాన్ని రాయండి.** **2 మా**

25. కనువిప్పుకలగటం **– ఈ జాతీయం ఏ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.** **2 మా**

26. వ్రతము తప్పి భుజింపంగ వలను గాదు.

**– ఈ వాక్యానికి సరియైన అధునిక భాషా పరివర్తనం గుర్తించి రాయండి.** **1 మా**

అ) నియమాన్ని వదిలి భోజనం చేయడం వీలుకాదు

ఆ) వ్రతము తప్పకుండా భోజనం చేయడం సరికాదు

ఇ) వ్రతము మధ్యలో భోజనం చేయడం వీలుకాదు

ఈ) వ్రతము అయిన తర్వాత భోజనం చేయడం మంచిది

27. "శ్రీను మీయింటికి రానన్నాడు" **– ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.** **1 మా**

28. **కింది పదాలలో వ్యతిరేకార్థానిచ్చే క్రియను గుర్తించి రాయండి.** **1 మా**

మేయక, మేసి, మేస్తూ, మేయాలని

29. పార్వతీదేవి వ్యాసునికి భిక్ష వేసింది **– ఈ కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చి రాయండి.** **1 మా**

30. సీతాకోక చిలుకను కుర్రవాడు పట్టుకున్నాడు **– ఈ వాక్యం కర్మణి వాక్యంగా మారినప్పుడు ఇలా మారుతుంది.**

**సీతాకోక చిలుక కుర్రవానిచే ..................... (ఖాళీ పూరించండి.)** **1 మా**

31. రాజు తప్పక వస్తాడు **– ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.** **1 మా**

32. ఔరా! ఈ చిత్రం ఎంత అందంగా ఉన్నది! **– ఇది ఏ రకమైన వాక్యమో రాయండి.** **1 మా**

33. దయచేసి నన్ను మన్నించండి **– ఇది ఏ రకమైన వాక్యమో గుర్తించి విడిగా రాయండి.** **1 మా**

అ) ప్రశ్నార్థకం ఆ) ప్రార్థనార్థకం ఇ) విధ్యర్థకం ఈ) చేదర్థకం